https://vijayamdaily.com
విజయం
పేజీలు : 6
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
బుధవారం/జనవరి/4/2023
https://vijayamdaily.com






-బలమైన క్యాడర్ ఉన్నా నడిపించే నాయకుడేడి..?
-రోజురోజుకు మారుతున్న రాజకీయ సమీకరణలు
-ఉత్సాహంతో కొందరు.. నిరుత్సాహంతో కొందరు
-అప్పుడే షురూ అయిన టికెట్ లొల్లి
-అయోమయంలో హస్తం నేతలు

# పేట కాంగ్రెస్.. నాయకుడేడి..?



(శివనాగిరెడ్డి, చంద్రుగొండ-విజయంన్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో అశ్వారావుపేట నియోజకవర్గం నేడు రాజకీయాలకు కేంద్ర బిందువుగా మారింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దు నియోజకవర్గమైన అశ్వారావుపేట విభిన్న రాజకీయాలకు నిలయమైంది. ఒకప్పుడు నియోజకవర్గంలో బలంగా ఉన్న కాంగ్రెస్ నేడు బలహీన పడుతుందనే చర్చ జరుగుతుంది. కూటమికి ఓటమి ఎరగని ఈ నియోజకవర్గంలో నేడు కాంగ్రెస్ పార్టీకి బలమైన నాయకుడే కరువయ్యారు. ఇదిలా ఉండగా (ఆలు లేదు...సులు లేదు అల్లుడు పేరు సోమలింగం) అన్నట్లు కాంగ్రెస్లో అప్పుడే టికెట్ల గోల మొదలైంది. క్యాడర్ను కాపాడుకోవాల్సిన నాయకులు టికెట్ నాకంటే నాకంటూ ప్రచారం చేసుకుంటూ కార్యకర్తల లో చులకన అయిపోతున్నారు.

మిగతా 2లో..

---

వసతి గృహం నుంచి ఇద్దరు విద్యార్థులు

# అదృశ్యం

పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు





(సత్తుపల్లి-విజయం న్యూస్)

సత్తుపల్లి ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహం నుంచి ఇద్దరు విద్యార్థులు అదృశ్యమైయిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది.కొత్తగూడెంకు చెందిన కంచపోగు రాజేశ్వరి,సత్తుపల్లి పట్టణం ఎన్టీఆర్ కాలనీకి చెందిన గద్దల శైలజ అనే ఇద్దరు విద్యార్థులు సత్తుపల్లి బాలికల వసతి గృహంలో చదువుకుంటున్నారు.

# పోలీసులు అంకితభావంతో పనిచేశారు

-వారందరికి అభినందలు తెలిపిన జిల్లా కలెక్టర్, సీపీ
-పోలీస్ ఈవెంట్స్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్, సీపీ



ఖమ్మం, జనవరి 3(విజయంన్యూస్): పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో పోలీస్ శాఖలోని వివిధ విభాగాల్లో స్టైండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్స్, కానిస్టేబుల్ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో భాగంగా 22 రోజుల పాటు కొనసాగిన దేహదారుఢ్య పరీక్షల ప్రక్రియను మంగళవారం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తో కలిసి పరిశీలించారు.

# పేట' కాంగ్రెస్ కు నాయకుడేడి..?



(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికలకు ఏడాది సమయం కూడా లేదు. కానీ నాయకులు ఎవరికి వారే యమునా తీరు ఉన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఫలితంగా నేడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పరిస్థితి అగమ్యాగోచరంగా మారింది. బలమైన క్యాడర్ ఉన్నప్పటికీ ఆ క్యాడర్ను కాపాడుకునే కరువయ్యారు.

మొదటినుంచి కాంగ్రెస్ కి కంచుకోట

అశ్వరావుపేట నియోజకవర్గం మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీకి బలమైన క్యాడర్ ఉంది. నాటి జలగం వెంగళరావు హాయాం నుంచి కాంగ్రెస్ పార్టీ పూర్తిగా బలమైన క్యాడర్ కలిగిన పార్టీగా ఉంది. 2004లో టిడిపి హయాంలో కొనసాగుతున్న తరుణంలో కూడా జలగం వెంకట్రావును గెలిపించిన మండలంగా చరిత్ర కలిగి ఉంది. తుమ్మల నాగేశ్వరావు మంత్రిగా ఉండి ఎన్నికలలు జరిగినప్పుడు కాంగ్రెస్ అభ్యర్థి జలగం వెంకట్రావు పట్టం కట్టారు. అనంతరం 2009లో నియోజకవర్గ పునరువిభజన ఏర్పడడంతో అశ్వరావుపేట నియోజకవర్గం ఏర్పడింది. దీంతో స్థానికుడైన రాజకీయ కుటుంబం నేపథం కలిగిన వాగేల మిత్ర సేన ని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నిలబెట్టింది. ఆ ఎన్నికల్లో ఆయన ఘనవిజయం సాధించారు. అనంతరం తెలంగాణ రాష్ట్రం ఏర్పడుతర్వాత జరిగిన 2014 ఎలక్షన్ లో వైసిపి అభ్యర్థి తాటి వెంకటేశ్వర్లు విజయం సాధించారు. ఆయన గెలుపుకు ప్రధాన కారణం కాంగ్రెస్ పార్టీ నాయకులై. వైయస్సార్ మృతి తర్వాత వైఎస్ జగన్ వైసీపీ పార్టీని స్థాపించడంతో కాంగ్రెస్ పార్టీ బలమైన క్యాడర్ వైసీపీకి మద్దతు తెలిపింది. దీంతో తాటి గెలుపుతో కాంగ్రెస్ పార్టీ మరోసారి తమ సత్తా చాటింది. ఆ తర్వాత నియోజకవర్గ అభివృద్ధి పేరుతో తాటి టిఆర్ఎస్ లో చేరడం, మంత్రి తుమ్మల నాగేశ్వరావు నాయకత్వం బలపడడంతో కొంత కాంగ్రెస్కు ఇబ్బందికరంగా మారింది. ఎంతో 2019 ఎలక్షన్ కాంగ్రెస్ పార్టీకి బలమైన అభ్యర్థి కరువైన పరిస్థితి ఏర్పడింది. రాజకీయ సమీకరణలో భాగంగా టిడిపి, కాంగ్రెస్ కూటమిగా ఏర్పడడంతో టిడిపి పార్టీకి పొత్తులో భాగంగా నియోజకవర్గంలోని టిడిపి అభ్యర్థి మెచ్చ నాగేశ్వరరావు విజయం సాధించారు. ఆయన విజయానికి కాంగ్రెస్ క్యాడర్ ప్రధాన కారణమని చెప్పాలి దీంతో మరోసారి కాంగ్రెస్ పార్టీ తమ ప్రాధాన్యతను తమ బలాన్ని నిరూపించుకుంది. రాష్ట్రం మొత్తం ఒక విధానమైన ఫలితాలు ఉంటే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మరో రకమైన ఫలితాలు వచ్చాయంటే అందుకు కారణం బలమైన క్యాడర్ కాంగ్రెస్ ఉండటమే.

బలమైన క్యాడర్ ఉన్న నడిపించేది ఎవరు

అశ్వరావుపేటలో బలమైన కాంగ్రెస్ ఉన్నప్పటికీ ఆ పార్టీని ముందుండి నడిపించే సరైన నాయకుడు లేకపోవడం ఆ పార్టీ శ్రేణుల్లో నైరాస ఏర్పడిందనే చెప్పాలి. కష్టం వచ్చినప్పుడు ఆదుకునే వారే కరువయ్యారు. తద్వారా కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు వేరే పార్టీలలో కి చేరే పరిస్థితి ఏర్పడింది.

మొదలైన టికెట్ లొల్లి

అశ్వరావుపేట కాంగ్రెస్లో పెద్ద తలనొప్పి వర్గాలు. కాంగ్రెస్ పార్టీలో గ్రూపులుగా వర్గాలుగా ఏర్పడి ఎవరికి వారై యమునాతిరినట్లుగా పనిచేస్తున్నారు. నాకే టికెట్ పక్క అంటూ ఎవరికి వారు టికెట్ కోసం నానాపాట్లు పడుతున్నారు. అధినేతలను ప్రసన్నం చేసుకునేందుకు నాయకులు ఇప్పటినుంచే ప్రయత్నాలు చేస్తున్నారు. నియోజకవర్గంలో సమన్వయం చేసే కాంగ్రెస్ నాయకులు లేకపోవడంతో క్యాడర్ కు పెద్ద తలనొప్పిగా మారింది. ఇప్పటికే ఈ టికెట్ నాది అని స్థానికులు, స్థానికేతర్లు కూడా పోటీ చేస్తామని ప్రకటనలు చేస్తున్నారు. పార్టీని ముందు నడిపించే నాయకుడు లేని అస్తిత్వం కోల్పోతున్న కాంగ్రెస్ ఇప్పటికైనా సరే నాయకత్వాన్ని తీసుకువచ్చి పార్టీకి పూర్వవైభవం తేవాలని కాంగ్రెస్ శ్రేణులు కోరుకుంటున్నారు. పార్టీలో ఉన్నవారు టికెట్ల కోసం కాకుండా పార్టీ బలోపేతం కోసం పనిచేస్తే అందరూ ఐక్యంగా ఉండి పార్టీను ముందు నడిపిస్తే మరోసారి అశ్వరావుపేట నియోజకవర్గం గెలుచుకుని కాంగ్రెస్ కంచుకోటగా అశ్వరావుపేట ను మార్చే అవకాశం ఉందని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు చెబుతున్నారు. చూద్దాం అశ్వరావుపేట కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు ఆలోచించే విధంగా నాయకత్వం మారుతుందా? ఆ విధంగా చర్యలు తీసుకుంటుందా? అశ్వరావుపేటలో కాంగ్రెస్ తన ఉనికిని చాటుకుంటున్న?? వేచి చూడాలి ఏమి జరుగుతుందో..

# పోలీసులు అంకితభావంతో పనిచేశారు



(మొదటిపేజీ తరువాయి)

ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్, మంగళవారం జరిగిన దేహదారుఢ్య పరీక్షలకు 939 మంది హాజరై ఈవెంట్లలో పాల్గొన్నారని, ఇందులో 605 మంది అభ్యర్థులు తుది పరిక్షలకు అర్హత సాధించారని తెలిపారు. 22 రోజుల్లో జరిగిన పరీక్షల్లో 21,809 మంది అభ్యర్థులు దేహధారుఢ్య పరీక్షలకు హజరైయ్యారని, ఇందులో 12,567 మంది అభ్యర్థులు తుది పరీక్షలకు అర్హత సాధించారని ఆయన తెలిపారు. దేహధారుఢ్య పరీక్షలు జరుగుతున్న పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాట్లను పోలీస్ కమిషనర్, కలెక్టర్ కు వివరించారు. ఖమ్మం పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్స్ లో డిసెంబర్ 8 వతేది నుండి జనవరి 3 వరకు ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగిన ఈ పరీక్షలలో

ఎక్కడ కూడా మానవ ప్రమేయం లేకుండా రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ రైడర్ ప్యాడ్లను ఉపయోంచడం ద్వారా ఎక్కడా ఎలాంటి ఆరోపణలకు, అక్రమాలకు ఆస్కారం లేకుండా పకడ్బంది ప్రణాళికతో సీసీ కెమెరాల పర్యవేక్షణలో పూర్తి పారదర్శకంగా రిక్రూట్మెంట్ పక్రీయ కొనసాగిందని పోలీస్ కమిషనర్ వివరించారు. ఎంపిక ప్రక్రియ సజావుగా పూర్తి చేయడంలో అంకితభావంతో భాధ్యతలు పోలీసు సిబ్బంది, మినిస్ట్రీయల్ స్టాఫ్, పి.ఈ.టి, వైద్య సిబ్బందికి, మ్యాగ్నిటిక్ ఇన్ఫోటిక్ ప్రవేటు లిమిటెడ్ టెక్నికల్ సిబ్బంది, ఐ.టి కోర్ సిబ్బంది, పిటిక్ సిబ్బందికి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగామ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా అసిస్టెంట్ కలెక్టర్ రాధిక గుప్తా, అడిషనల్ డీసీపీ లా%ద%ఆర్డర్ సుభాష్ చంద్ర బోస్ , ఏసీపీ అక్షాంశ్ యాదవ్ , ఏసీపీలు ప్రసన్న కుమార్ , అంజనేయులు, భస్వారెడ్డి , వేంకటేశ్, రహెమాన్, వెంకటస్వామి, రవి, బాబురావు తదితరులు వున్నారు.





## వసతి గృహం నుంచి ఇద్దరు విద్యార్థునులు అదృశ్యం

(మొదటిపేజీ తరువాయి)

అనంతర మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు ఇచ్చేందుకు హాస్టల్ వార్డెన్ వెళ్లినట్లు విద్యార్థునులు తల్లిదండ్రులు చెప్తున్నారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు ఆచూకీ కోసం దర్యాప్తు చేస్తున్నారు. పిల్లలూ రాత్రైన రాకపోవడంతో విద్యార్థులు తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. వారు సోమ వారం మధ్యాహ్నం సమయంలో విద్యార్థులు అదృశ్యమైయ్యారని బాలికల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తంచేశారు. వార్డెన్ నిర్లక్ష్యం కారణంగానే మా విద్యార్థునులు కనిపించకుండా పోయారని ఆరోపిస్తూ ఆందోళన చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు హాస్టల్ ముందుకొచ్చి ఆందోళన చేశారు.



# ‘కంటి వెలుగు’ మనందరి బాధ్యత

**- ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో సక్సెస్ చేయాలి**
**- జనవరి 18 నుంచి కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమం ప్రారంభం**
**- ఈ నెల 12 లోగా జిల్లా ఇంఛార్జి మంత్రి సమక్షంలో ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశం**
**- వంద పని దినాలలో నిర్దేశిత తేదీలలో ప్రతి గ్రామం, వార్డుల వారీగా కంటి పరీక్షా శిబిరాలు నిర్వహించాలి**
**- కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమంపై ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్ లు, అధికారులతో వీడియో సమావేశంలో దిశా నిర్దేశం చేసిన రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖల మంత్రి తన్నీరు హరీష్ రావు**

**ఖమ్మం, జనవరి 3(విజయంన్యూస్):**
రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 18 నుండి నిర్వహించు కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా నిర్వహించి విజయవంతం చేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖల మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి, రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమంపై ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్ లు, సంబంధిత జిల్లా అధికా రులతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షిం చారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ, ప్రజల కంటి సమస్యలు తొలగించుటకు ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమం చేపట్టారని, ఇందులో భాగంగా రెండవ విడత కార్యక్రమం ఈ నెల 18 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించనున్నందున షెడ్యూల్ రూపొందించుకొని పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో గ్రామాల్లో, వార్డులలో ప్రజలంతా కంటి వెలుగు శిబిరాలను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించు అతి పెద్ద కమ్యూనిటీ స్క్రినింగ్ ను విజయవంతంగా పూర్తి చేసి గిన్నిస్ బుక్ రికార్డు లో చోటు సాధించాలని మంత్రి అన్నారు. కంటి వెలుగు శిబిరాల్లో సమాచారం నమోదు చేసేందుకు ప్రత్యేకంగా ట్యాబులను అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో మొదటి విడత కార్యక్రమంలో 827 బృందాలు పని చేయగా, ఇప్పుడు ఆ సంఖ్యను 1500కు పెంచినట్లు, జిల్లాలో గల జనాభాకు అనుగుణంగా వంద పని దినాలలో నిర్దేశిత తేదీలలో నిర్వహించే విధంగా శిబిరాలు నిర్వహించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ముందు చూపుతో పెట్టిన ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరం కలిసి విజయవంతం చేయాలని అన్నారు. గ్రామాల్లో కంటి చూపు సమస్యతో బాధపడే వారి బాధలు తీర్చేందుకు కంటి వెలుగు దోహద పడుతుందని, దానిని విజయవంతం చేసేందుకు సర్పంచ్, ఉప సర్పంచ్, ఎంపీటీసీ, వార్డు సభ్యులు, అధికారులు, డిఆర్డిఏ విభాగం సమిష్టిగా పని చేయాలని అన్నారు. కంటి వెలుగు క్యాంప్ జరిగే రోజు అందుబాటులో ఉంటూ కావాల్సిన వసతులు దగ్గరుండి కల్పించాలని, గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరినీ పంచాయతీ అధికారులు ఇంటికెళ్లి ఈ కార్యక్రమం దగ్గరకు తీసుకొచ్చి పరీక్షలు చేయించాలని అన్నారు. కంటి వెలుగులో అందిస్తున్న అద్దాలు కూడా చాలా బాగున్నాయని, అవసరం ఉన్న అందరికీ ఇవి అందేలా మనం కృషి చేయాలని మంత్రి పేర్కొన్నారు. సీఎస్ సోమేష్ కుమార్ మాట్లాడుతూ, కంటి వెలుగు పకడ్బందీగా అమలు చేసేందుకు జిల్లా స్థాయిలో సిద్ధం చేసుకున్న షెడ్యూల్ కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. పంచాయతీ, మున్సిపాలిటీలో ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని, ప్రజలు అడిగే వివిధ సందేహాలు నివృత్తి కోసం ఎఫ్.ఎక్యు తయారు చేసుకోవాలని సూచించారు. కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరం నుండి ఈ వీడియో



సమావేశంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్. మధుసూదన్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, జెడ్పి సిఇఓ వివి. అప్పారావు, డిఆర్డీఓ విద్యాచందన, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, జిల్లాలోని మునిసిపల్ చైర్ పర్సన్లు, మునిసిపల్ కమిషనర్లు, జిల్లా కంటి వెలుగు నోడల్ అధికారి డా. రాంబాబు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.




## అంబేద్కర్ నగర్ లో ఘనంగా సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు



**కల్లూరు జనవరి03 (విజయం న్యూస్)**
భారతదేశంలో మొట్ట మొదటి మహిళా ఉపా ధ్యాయురాలు చదువుల సరస్వతి అయిన సావిత్రి భాయి జన్మదినాన్ని పురస్కరించుకొ ని స్థానిక అంబేద్కర్ నగర్ లో మహిళా ఉపాధ్యాయురాలకు అంబేద్కర్ విగ్రహంనందు ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల నందు పనిచే స్తున్న మహిళా ఉపాధ్యాయురాలకు శాలు వాతో సత్కరించటం జరిగింది.ఈ కార్యక్రమా న్ని అంబేద్కర్ వాది ఉబ్బన బాబురావు అధ్యక్షత వహించటం జరిగింది.మహిళా ఉపాధ్యాయులు,పెద్దలు పాల్గొనడం జరిగిం ది.బాబురావు మాట్లాడుతూ మహిళా వివక్షత తగ్గాలంటే ప్రతి మహిళచదువుకొని అన్ని రంగాలలో రాణించాలనీ,ఆనాటి సాంప్ర దాయాలు వదిలిపెట్టి సావిత్రి భాయి ఆలోచ నలు ఆచరణలో పెడితే అంబేద్కర్ ఆశయా లు నెరవేరాతాయనీ కోరారు.కార్యక్రమ%శీ%లో ముత్తమాల సురేష్, బీరవల్లి రాంబాబు, ఉబ్బననాగరాజు,ఉబ్బన ప్రభాకర్ రావు, బిరవల్లి శ్రీనివాసరావు,పెరుమాళ్ళ ముత్త య్య,కె.వి,వరకా రామారావు,బర్రె విజయ్ కుమార్,మేకలరవి,రాయల రవి,ప్రభుత్వ ఉపాధ్యాయురాలు పారా సీతారత్నం,పెరు మాల లక్ష్మికాంతకుమారి,నాగవేణి,మాణి క్యం,శ్రీదేవి,పద్మ,రాజేశ్వరి,విజయరాణి,నరస మ్మ,పార్వతి,శోభ,భానుప్రియ,జమాల కుమా రి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలి

### సర్పంచులు, అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం, జనవరి 3(విజయంన్యూస్):**
గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని ప్రజ్ఞ సమావేశ మందిరంలో అధికారులు, గ్రామ సర్పంచులతో గ్రామాల అభివృద్ధిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వనరులు వుండి, అధిక ఆదాయం గల గ్రామ పంచాయతీల అభివృద్ధికి కార్యాచరణ చేసి అమలు చేయాలన్నారు. జిల్లాలో వనరులు, ఆదాయం గల ఖమ్మం రూరల్ మండలం పెద్దతాండ, ఏదులాపురం, పోలేపల్లి, గుర్రాలపాడు, కూసుమంచి మండలం పాలేరు, కామేపల్లి మండలం కొమ్మినేపల్లి, కల్లూరు మండలం కల్లూరు గ్రామ పంచాయతీల అభివృద్ధిపై ఆదాయం, అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీల్లో ఆదాయం, ప్రాధాన్యత క్రమంగా ఏ ఏ పనులు చేపట్టాలి, చేపట్టే పనులు త్వరితగతిన పూర్తికి చర్యలపై కార్యాచరణ చేయాలన్నారు. పనుల ప్రతిపాదనలు, టెండర్ ప్రక్రియ, నాణ్యతతో పనుల పూర్తిపై దృష్టి పెట్టాలన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి ఉండాలన్నారు. మునిసిపాలిటీలకు దీటుగా అభివృద్ధి చెందాలన్నారు. 2022-23 సంవత్సరంలో ఈ 7 గ్రామ పంచాయతీల్లో 222 పనులు చేపట్టి, 174 పనులు పూర్తి చేసినట్లు ఆయన అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ చేపట్టి పూర్తిచేసిన పనులు, క్రొత్తగా చేపట్టబోయే పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. పురోగతిలో ఉన్న పనులు వెంటనే పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, జెడ్పి సిఇఓ వి.వి. అప్పారావు, పీఆర్ ఇఇ కెవికె. శ్రీనివాస్, డివిజనల్ పంచాయితీ అధికారులు ఆర్. పుల్లారావు, వి. ప్రభాకర రావు, ఎంపిడివోలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## టీఎన్జీవో తాలూకాలకు భవనాలను కేటాయించాలని కలెక్టర్‌కు వినతి

(ఖమ్మం-విజయంన్యూస్)



మధిర,వైరా,ఖమ్మం రూరల్ టీ ఎన్ జీ ఓ తాలూకా యూనిట్ ల భవనాలకు స్థల కేటాయింపు,నిర్మాణానికి అనుమతించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ని కోరిన జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్ వినతి చేశారు.మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో సహచర ఉద్యోగులతో కలిసి జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్ ని కలిసి ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వైరా తాలూకా యూనిట్ నిర్మాణానికి స్థలం కేటాయించి,నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కోరారు. అదేవిధంగా మధిర,ఖమ్మం రూరల్ తహసీల్దార్ కార్యాలయాల్లో నిరుపయోగంగా శిథిలావస్థలో ఉన్న టీఎన్జీఓ బిల్డింగ్ లను కూల్చి వేసి వాటి స్థానంలో కొత్త బిల్డింగ్ లు నిర్మించడానికి అనుమతించాలని జిల్లా కలెక్టర్ శ్రీ వి.పి.గౌతమ్ కి అఫ్జల్ హసన్ విజ్ఞప్తి చేశారు. దీంతో జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి, తక్షణమే అనుమతులు ఇవ్వాల్సిందిగా సంబంధిత శాఖలకు ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా జిల్లా ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్ లో సదరన్ విభాగంలో ఔట్ సోర్సింగ్ పద్ధతిన విధులు నిర్వహిస్తున్న వినయ్,కిషన్ రావు,కోరివి వీరయ్య లు అనే ఉద్యోగులకు గత రెండేళ్లుగా జీతాలు రాని విషయం గూర్చి అఫ్జల్ హసన్,కలెక్టర్ వి.పి.గౌతమ్ దృష్టికి తీసుకెళ్లగా...తక్షణమే సదరు ఉద్యోగుల జీతాలను చెల్లించాలని హాస్పిటల్ సూపరిండెంట్ బి.వెంకటేశ్వరరావు కు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అర్గనైజింగ్ సెక్రెటరీ నందగిరి శ్రీను,జిల్లా పబ్లిసిటీ సెక్రెటరీ బుద్దా రామకృష్ణ తదితరులు ఉన్నారు. ఇరిగేషన్ చీఫ్ ఇంజినీర్ శంకర్ నాయక్ ని ఇరిగేషన్ ఫోరమ్ బాధ్యులు నరేష్,రమణ, షమ్మీ అన్వర్ తదితరులతో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ చేసినారు.

## కలెక్టర్ ను కలిసిన టీయూడబ్ల్యూజే ఐజేయు నాయకులు

### – న్యూ ఇయర్ సందర్భంగా పుష్పగుచ్ఛంతో అభినందనలు

### – జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి

(ఖమ్మం-విజయంన్యూస్)



నూతన సంవత్సరం సందర్భంగా టి యు డబ్ల్యూజే ఐజేయు జర్నలిస్టు యూనియన్ నాయకులు ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్ ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాం క్షు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు కట్టెకోల రామనారాయణ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో జిల్లా అభివృద్ధికి సంబంధించి మంచి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లాలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో పనిచేసిన కొందరు కలెక్టర్ల ఉన్నతమైన పనితీరును ప్రస్తావించారు. కలెక్టర్ గా తమరి పనితీరు ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు నచ్చే విధంగా ఉందని అభిప్రాయపడ్డారు. పేద ప్రజలకు న్యాయం జరగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ జర్నలిస్టు మిత్రులందరికీ నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు సీనియర్ జర్నలిస్టు రవీంద్ర శేషు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సామినేని మురారి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాసరావు, ఖమ్మం నగర కమిటీ , ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మైస పాపారావు, యూనియన్ నగర కమిటీ కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు , ఐజేయు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె మొహిద్దిన్, జిల్లా ఆర్గ నైజింగ్ సెక్రటరీ ఏగినాటి మాధవరావు, ఖమ్మం ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కూరాకుల గోపి, కోశాధికారి నామ పురుషోత్తం, జిల్లా నాయకులు జనార్ధన చారి, మేడి రమేష్, నగర కోశాధికారి రాయల బసవేశ్వర రావు, వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు అప్పారావు, జకీర్, విజయ్, ఫోటో జర్నలిస్టు తాజ్ నోత్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

## ఖమ్మంలోని 42 డివిజన్ లో వైభవంగా వైకుంఠ ఏకాదశి పూజలు

(ఖమ్మం-విజయంన్యూస్)



వైకుంఠ ఏకాదశి సందర్భంగా 42వ డివిజన్లో గల శ్రీ రామలింగేశ్వర స్వామి, ఆంజనేయ స్వామి టెంపుల్ నందు గుడి నందు వైకుంఠ ద్వాదశి కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీ పార్వతీ పరమేశ్వరులు,శ్రీ సీతా రామ చంద్ర స్వామి వైకుంఠ ఏకాదశి కార్యక్రమము కనులవిందుగా అర్చకులు చంద్రశేఖర్ శాస్త్రి అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదములు గోత్రనామాలు ఈ కార్యక్రమంలో తోడేటి లింగరాజు భక్త బృందం, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరైయ్యారు.

## సాగర్ జలాల సరఫరాలో వారా బంది ఎత్తివేయాలి

### – జనవరి 26న ఖమ్మంలో రైతు ర్యాలీని జయప్రదం చేయండి

### – పోతినేని సుదర్శన్ రావు తెలంగాణ రైతు సంఘం అధ్యక్షులు



ఖమ్మం, జనవరి 3(విజయంన్యూస్)

సాగర్ జలాల సరఫరాలో వారాబందిని ఎత్తివేయాలని, రైతులకు సరఫరా నీటిని విడుదల చేయాలని సీపీఎం రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక చర్యలు మానుకొని చట్టబద్ధమైన గిట్టుబాటు ధర కల్పించాలని ఢిల్లీ సరిహద్దుల్లో 13 నెలల పాటు కొనసాగిన రైతు ఉద్యమం విరమణ సందర్భంగా నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం సంయుక్త కిసాన్ మోర్చాకి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ పిలుపుమేరకు జిల్లా కేంద్రంలో జనవరి 26న రైతు సంఘాలు వ్యవసాయ కూలీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే రైతు మహా ర్యాలీలను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు పిలుపునిచ్చారు. ఖమ్మం సుందరయ్య భవన్లో తెలంగాణ రైతు సంఘం అధ్యక్షులు మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగిన రైతు సంఘం జిల్లా, కమిటీ సమావేశంలో సుదర్శన్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ రైతు ఉద్యమంలో చనిపోయిన వారి కుటుంబాలకు నష్టపరిహారం ఎ చెల్లించటం, రైతులపై పెట్టిన తప్పుడు కేసులు ఎత్తివేయటం, విద్యుత్ సవరణ బిల్లు పార్లమెంట్ నుంచి ఉపసంహరించుకోవడం, గిట్టుబాటు ధరలకు చట్టబద్ధత కల్పించడం, స్వామినాథన్ కమిటీ సిఫార్సు నమోదు చేయటం, వ్రాతపూర్వకంగా ప్రభుత్వం హామీ ఇచ్చి అమలు చేయడం లేదని అన్నారు. రైతాంగ సమస్యలు పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా జనవరి 26న జిల్లా కేంద్రంలో జరిగే మహా ర్యాలీలో రైతులందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.. తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ గడిచిన వానాకాలం సీజన్లో అధిక వర్షాలు తెగుళ్లు సోకి పత్తి మిర్చి పంట దారుణంగా దెబ్బతిన్నాయని పత్తి మిర్చి పంటలు పీకే సీను రైతులు వేసంగి సీజన్లో. మొక్కజొన్న సాగు చేస్తున్నారని వరి పంట రెండో పంటగా సాగు అవుతుందని సాగర్ జలాలు సరఫరాలో రాష్ట్ర ప్రభుత్వం విధించిన వారాబంది పద్ధతిని ఎత్తివేసి సాగర్ ఆయకట్టు చివర సాగు భూములకు సాగునీటినందించాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న జాప్యం నివారించాలని, గన్ని సంచులు కొరత లేకుండా జిల్లా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మిర్చి నష్టం పై సర్వే జరిపి రైతులకు నష్టపరిహారం అందించాలని కోరారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నున్నా నాగేశ్వరరావు, తాత భాస్కరరావు, వాసిరెడ్డి ప్రసాద్ సహాయ కార్యదర్శులు చింతనిపు చలపతిరావు, ఎస్కే మీరా దుగ్గి కృష్ణ, శీలం పకీరమ్మ, రచ్చా నరసింహారావు, బిక్కసాని గంగాధర్ జిల్లా కమిటీ సభ్యులు మల్లెంపాటి రామారావు, తుళ్లూరు రమేష్, సుదర్శన్ రెడ్డి, వనమా చిన్న సత్యనారాయణ, వెంకట్ రెడ్డి, రమేష్, కుటుంబరావు, ఉమా, తోటకూర వెంకట నరసయ్య శీలం సత్యనారాయణ రెడ్డి, వజా రామారావు, కొల్లేటి ఉపేందర్, రాజు, మంద సైదులు, కూచిపూడి మధు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రులు

ఖమ్మం-విజయంన్యూస్)





హైదరాబాద్ మంత్రుల క్యాంపు ఆఫీస్ లో మంత్రి శ్రీనివాస్ గౌడ్, పువ్వాడ అజయ్ లతో ఖమ్మం జిల్లా గౌడ సంఘం క్యాలండర్ ఆవిష్కరణ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాతి సత్యనారాయణ గౌడ్, అమరగాని వెంకన్న గౌడ్, తాళ్లపల్లి రామకృష్ణ గౌడ్, తొండల సత్యనారాయణ గౌడ్, బొమ్మగాని నరసింహారావు గౌడ్, గడ్డం శ్రీనివాస్ గౌడ్, సత్యగౌడ్ తోడుపునూరి, వచ్చావాయి మంగరావు గౌడ్, బూరుగడ్డ వెంకట్ గౌడ్, పండ్ల మనోజ్ గౌడ్, కట్టెకోల గోపిగౌడ్ పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి పాటుపడుదాం..

**నాగురు వెంకటాపురం/జనవరి 3/విజయం న్యూస్:-**



మండలంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పథంలో పయనించే దిశగా పాటుపడాలని మండల తహసిల్దార్ అంటి నాగరాజు, మండల అభివృద్ధి అధికారి అరవింద్ రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సమీక్ష సమావేశం ఎంపీడీవో అడ్డూరి బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో వారిరువురు పాల్గొని మాట్లాడారు. గోదావరి వరదల సమయంలో మండల వ్యాప్తంగా ముంపు ప్రాంతాల్లోని కుటుంబాల వివరాలను సేకరించి నివేదికను శుక్రవారం అందించాలని గ్రామపంచాయతీ కార్యదర్శులకు సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఎగువ ప్రాంతానికి తరలించే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి పంచాయతీలోని ఎవెన్యూ ప్లాంటేషన్ సంరక్షణ బాధ్యత పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పశువులు, గేదెలు, మేకలు మూలంగా మొక్కలు అంతరించిపోకుండా ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ-హెల్త్ ప్రొఫైల్, రెవిన్యూ, తదితర అంశాలపై సమీక్ష సమావేశం జరిపారు. మండల పంచాయతీ అధికారి హనుమంతరావు, వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులు కృష్ణారావు, ప్రవీణ్ కుమార్, సంతోష్ అనిల్ ,సురేష్, వేణు,శృతి,మౌనిక, ఉపాధి హామీ పథకం సహాయకులు పాయం వెంకటేష్, రమేష్, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శులకు సూచనలిస్తున్న తహశీల్దార్ నాగరాజు.

# పొట్ల ఆధ్వర్యంలో గడపగడప కాంగ్రెస్...

## ప్రజా పాలన కావాలంటే కాంగ్రెస్ పాలన రావాలి...



**కొత్తగూడెం జనవరి 3 ( విజయం ప్రతినిధి )**

కొత్తగూడెం నియోజకవర్గం కొత్తగూడెం మున్సిపాలిటీలో గడపగడపకు కాంగ్రెస్ అనే పేరుతో పొట్ల నాగేశ్వరరావు ప్రారంభించారు. మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డ్ లో ప్రజల అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలందరితో మమేకమై వారు చెప్తున్న సమస్యలను వింటూ ఎలాంటి పాలన అందిస్తే వారి సమస్యలు తొలగుతాయని అనే ఉద్దేశంతో ఈ యాత్ర ప్రారంభమైందని తెలియజేశారు. అంతే కాకుండా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నియంతృత్వ పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నిత్యావసర సరుకుల ధరలు పెంచి సామాన్యుని నడ్డి విరగకోడుతున్నాయని తెలిపారు.చందాలు దందాలు లేని పాలన కావాలంటే ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు.ఈకార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గం టిపిసిసి సభ్యులు మరియు రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ జేబీ శౌరీ, ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టిపిసిసి సభ్యులు మాళోత్ రాందాస్ నాయక్,జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏనుగుల అర్జున్ రావు,సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి వీరాపురం రామలక్ష్మణ్ రావు,జిల్లా మైనార్టీ నాయకుడు మహమ్మద్ గౌస్,జిల్లా ఓబిసి నాయకులు అల్లాడి నరసింహారావు,చుంచుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బిక్షపతి,జిల్లా విద్యార్థి నాయకుడు అజ్మీర సురేష్ నాయక్, సాయి ప్రకాష్, రుక్సానా, ఎస్.కె యాకూబ్, అవిద, సాయి, షరీఫ్, అల్లి విల్సన్, తదితరులు పాల్గొన్నారు...

# పేద వ్యాపారులకు న్యాయం జరిగే వరకు సిపిఐ అండగా ఉంటుంది

**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎసకె.సాబీర్ పాషా కూల్చివేతలపై సిపిఐ నిరసన గళం**

**సిపిఐ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో భారీ ప్రదర్శన మున్సిపల్ కార్యాలయం ముట్టడి ధర్నా..**

**కమిషనర్ ను అరెస్ట్ చేయాలని రోడ్డుపై బైటాయించి రాస్తారోకో - కొత్తగూడెంలో ఉద్రిక్తత**

**కొత్తగూడెం జనవరి 3(విజయం ప్రతినిధి ):**



ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయకుండా అర్ధరాత్రి వేల కూరగాయల వ్యాపార సముదాయాలను కూల్చివేసి పేద వ్యాపారులను రోడ్డుపాలు చేసిన కొత్తగూడెం మున్సిపల్ కమీషనర్పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా డిమాండ్ చేశారు. ఇంటిగ్రేటెడ్ వ్యాపార సముదాయాల నిర్మాణం పేరుతో మున్సిపల్ కమీషనర్ ఆదేశాలతో సిబ్బంది మంగళవారం తెల్లవారుజామున కొత్తగూడెం పట్టణంలోని కూరగాయల వ్యాపార సముదాయాలను కూల్చివేశారు. ఈ చర్యలను ఖండిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో మార్కెట్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి కార్యాలయం ప్రధాన ద్వారా ఎదుట బైటాయించి ధర్నా చేపట్టారు. కమీషనర్ చర్యలను నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు, కమీషనర్ సమాదానం చెప్పాలని ఆరు గంటలపాటు దర్నా నిర్వహించారు. కమీషనర్ స్పందించకపోవడంతో ప్రధాన రహదారిలో బైటాయించి వాహనాల రాకపోకలను అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు, సిపిఐ నాయకులు, వ్యాపారులకు మద్య తీవ్ర వాగ్వివాదం, తోపులాట చోటుచేసుకుంది. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ కొత్తగా విదుల్లో చేరిన కమీషనర్ తన మార్కును ప్రదర్శించుకునేందుకే ఇలాంటి చర్యలకు పాల్పడ్డాడని, ప్రత్యామ్నయం ఏర్పాటు విషయంలో జిల్లా కలెక్టర్తో సంప్రదింపులు జరుపుతున్న క్రమంలో కమీషనర్ ఒంటెందు పోకడలతో కూల్చివేతకు పాల్పడ్డాడని, కోర్టు స్టే ఆర్డర్ ఉన్నప్పటికి దాన్ని దిక్కరించి పేదల బ్రతుకులు కూల్చివేశాడన్నారు. ప్రత్యామ్నయ వ్యాపార సముదాయాల ఏర్పాటుకోసం కోటి రూపాయలు నిధులు మంజూరయ్యాయని, వాటితో నిర్మాణాలు చేపట్టకుండా కూల్చివేతకు పాల్పడి పేదలను రోడ్డుపాలు చేశాడని విమర్శించారు. మార్కెట్ లో రోజువారిగా పది లక్షలకుపైగా వ్యాపార లావాదేవీలు జరుగుతుంటాయని ముందస్తు పెట్టుబడులు పెట్టి కూరగాయలు దిగుమతి చేసుకొని వాటిని ఎక్కడ అమ్ముకోవాలే తెలియక దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, జిల్లా ఉన్నతాధికారులు, ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. జరిగిన నష్టానికి మున్సిపల్ శాఖ పూర్తి భాధ్యత వహించి నష్టపరిహారం చెల్లించాలని, స్టే ఆర్డన్ను దిక్కరించి కూల్చివేతలకు పాల్పడిన కమీషనర్పై కేసునమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళనా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుత్తుల సత్యనారాయణ, వై.శ్రీనివాసరెడ్డి, జిల్లా సమితి సభ్యులు గెద్దాడు నగేష్, కె.జమలయ్య, కందుల భాస్కర్, భూక్య శ్రీనివాస్, కె. రత్నకుమారి, కౌన్సిలర్లు బోయిన విజయ్కుమార్, పి.సత్యనారాయణచారి, నాయకులు మాచర్ల శ్రీనివాస్, పిడుగు శ్రీనివాస్, షాహీన్, భాగ్యలక్ష్మి, విజయలక్ష్మి, మాతంగి లింగయ్య, లక్ష్మినారాయణ, వ్యాపారులు లక్ష్మినర్సింహారావు, రహమాన్, సజ్జు, కుమార్ తదితరులు పాల్గొన్నారు. సిపిఎం నాయకులు భూక్య శ్రీనివాస్, లిక్కబాలరాజు, లక్ష్మి, పలువురు బిఆర్ఎస్ కౌన్సిలర్లు సంఘీబావం ప్రకటించి ఆందోళనలు పాల్గొన్నారు.

# నూతన మెడికల్ ఆఫీషర్గా కనకం తనూజ..

**చంద్రుగొండ జనవరి 3(విజయం న్యూస్ ):**



ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వ్యాధులకు టెస్టులు చేయబడుతాయని మెడికల్ ఆఫీషర్ కనకం తనూజ అన్నారు. మంగళవారం నూతన మెడికల్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం విలేకరులతో ఆమె మాట్లాడుతూ... తాను గతంలో పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేయటం జరిగిందని, ప్రమోషన్ బదిలీపై ఇక్కడకు రావడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్యం అందుబాటులో ఉందని, మందుల కొరత ఎక్కడా లేదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం ఉందని, ఇకపై ఆ నమ్మకాన్ని మరింత పెంచేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం మెడికల్ సిబ్బంది నూతన మెడికల్ ఆఫీషర్ ను అభినందించారు.

# కూసుమంచి ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్

**(కూసుమంచి-విజయంన్యూస్**



కూసుమంచి ఉన్నత పాఠశాలలో మంగళవారం తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రభుత్వ ,ప్రైవేటు ,కేజీబీవీ ,గురుకుల, పాఠశాలలకు చెందిన 10వ తరగతి విద్యార్థులు 40 మంది పాల్గొన్నారు.ఈ పోటీలలో తెలుగు మీడియం విభాగంలో ప్రథమ స్థానం రఫీ (జెడ్పీ హెచ్ఎస్ చేగొమ్మ), ద్వితీయ స్థానం జయ పద్మిని (జెడ్పీ హెచ్ఎస్ నాయకన్ గూడెం, తృతీయ స్థానం, కే దేవీ (జెడ్పీ హెచ్ఎస్, జక్కేపల్లి) విద్యార్థులు నిలిచారు. ఇంగ్లీషు మీడియం విభాగంలో ప్రథమ స్థానంలో లోకేశ్ (జెడ్పీ హెచ్ ఎస్ మల్లేపల్లి), ద్వితీయ స్థానంలో నవ్య(జెడ్పీ హెచ్ ఎస్ కూసుమంచి) విద్యార్థులు నిలిచారు. ప్రైవేట్ పాఠవాలల విభాగంలో ప్రథమ స్థానంలో వై శరత్( ప్రగతి విద్యాలయం), ద్వితీయ స్థానంలో అఖిల( ప్రగతి విద్యాలయం) విద్యార్థులు నిలిచారు. ఈ సందర్భంగా ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికైనారు. ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి ఎంవి రామాచారి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం కూసుమంచి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేల విక్రమ్ రెడ్డి, ఉపాధ్యాయులు ఆదిలక్ష్మి, భానుమతి, జయమ్మ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

vijayam_daily vijayam_telugu vijayam_news విజయం

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**అశ్వాపురం, జనవరి 3, (విజయం న్యూస్)**



మండల కేంద్రంలోని రైతు వేదిక లో మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 43 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 43 లక్షల రూపాయల విలువగల చెక్కులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ పథకం దేశానికి ఆదర్శం అని, మహిళలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది అని అన్నారు. కళ్యాణ లక్ష్మీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుంది అని అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకంతో పేదింటి ఆడబిడ్డల పెండ్లికి రూ.1,00,116 ఆర్థిక సహాయం అందిస్తుందని అన్నారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుంది అని, మహిళల కోసం ప్రభుత్వం కొత్త కార్యక్రమాలు చేపడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ఉపయోగించుకొని మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని సూచించారు. మహిళల రక్షణ కోసము షి టీమ్స్, గర్భినిలు, చిన్నారుల ఆరోగ్య కోసము ఆరోగ్య లక్ష్మి పథకం, బాలింతల చిన్నారుల కోసము కేసిఆర్ కీట్స్ లాంటి పథకాలను ప్రవేశ పెట్టారు అని గుర్తు చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని తెలిపారు, ఎనిమిదిన్నర సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి పైసా సహాయం చేయలేదన్నారు . అభివృద్ధికి సహకరించకుండా ఇబ్బందులకు గురి చేస్తూ ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వడం లేదన్నారు. సంక్షేమ రంగంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, కేంద్ర ప్రభుత్వం ఓర్వక లేక ఉచితాలు వద్దు, సంక్షేమ పథకాలు రద్దు చేయాలని మాట్లాడటం సరైనది కాదన్నారు. బడా కార్పొరేట్ సంస్థలకు బ్యాంకులలో రుణాలు తీసుకొని ఎగగొడితే వారి రుణాలు 12 లక్షల కోట్లు కేంద్ర ప్రభుత్వం మాఫీ చేసింది అన్నారు. బిజెపి పాలనలో ఆర్థిక వ్యవస్థ వెనుకబడుతుంది అన్నారు. అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రాష్ట్రం దేశంలో నెంబర్ వన్ గా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సూది రెడ్డి సులక్షణ, వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, ఎంపీటీసీలు తాటి పూజిత, ఏనిక రవి, సర్పంచులు బానోత్ శారద, మర్రి మల్లారెడ్డి, సున్నం రాంబాబు, తహసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో వరప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్, నాయకులు సూది రెడ్డి గోపిరెడ్డి, కొల్లు మల్లారెడ్డి, వెన్న అశోక్ కుమార్, గద్దల రామకృష్ణ మండల ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, పలు శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# రవీంద్ర పబ్లిక్ స్కూల్‌లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**అశ్వాపురం, జనవరి 3, (విజయం న్యూస్)**

మండల కేంద్రంలోని రవీంద్ర పబ్లిక్ స్కూల్ లో సంఘ సంస్కర్త, భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డ రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలిత సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అణగారిన వర్గాల, బాలికల విద్య కోసం, సామాజిక దురాచారాలను రూపుమాపడం కోసం సావిత్రిబాయి పూలే చేసిన కృషిని ప్రధానోపాధ్యాయులు దొడ్డ రమేష్ విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకుని సామాజిక సేవకు, దేశాభివృద్ధికి మహిళలు, విద్యార్థులు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతి, గీత, పల్లవి , ఫాతిమా, ఉషశ్రీ, కవిత, రుదా, విద్యార్థులు పాల్గొన్నారు.

# టీబి నియంత్రణలో జిల్లా ముందంజ

**ఏన్కూరు, జనవరి 3 (విజయం న్యూస్)**



టీబి నియంత్రణలో ఖమ్మం జిల్లా ముందంజలో ఉన్నదని టీబి నియంత్రణ అధికారి డాక్టర్ సుబ్బారావు తెలిపారు. మండలంలో నాచారం, భీమ్లా తండా తదితర గ్రామాల్లో టీబి నియంత్రణ లక్ష్యంగా జరుగుతున్న ఇంటింటా సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సర్వేకు ప్రజలు సహకరించి టీబి రహిత సమాజం కోసం సహకరించాలని ఆయన కోరారు. ఐదు గ్రామాల్లో కలిపి 750 ఇళ్లను సర్వే చేయడం జరిగిందన్నారు. నిశ్చయ్ పోషన్ ద్వారా ప్రతి టీబి పేషెంట్ కి నెలకు 500 రూపాయలను వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సురేష్, లింగాల ఝాన్సీ, బండ మధు, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ విద్యా వ్యాప్తికి సావిత్రి బాయి పూలె స్ఫూర్తిదాయకం

## డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**కామేపల్లి జనవరి 03 (విజయం న్యూస్)**

భారతదేశపు తొలి మహిళా సావిత్రి బాయి పూలె ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మి, కులమతాలకతీతంగా అగ్రవర్ణాన్ని ఎదిరించి, భారతదేశంలో మొట్టమొదట బాలికల పాఠశాలను ప్రారంభించి స్ఫూర్తిదాయకంగా నిలిచారని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కొనియాడారు. మంగళవారం పండితాపురం గ్రామంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశారని అన్నారు. ముఖ్యంగా మహిళలను చైతన్యపరచి తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా బాలికల పాఠశాలను ఏర్పాటు చేసి స్త్రీలకు లాంతరు వెలుగులో వయోజన విద్యను కల్పించారు. మూఢనమ్మకాలు, పురుషుల నుండి మరియు అగ్రవర్ణాల వారి నుండి ఎన్ని ఆటంకాలు ఎదురైనా విద్యను నేర్పించారు. వారి స్ఫూర్తితోనే ఈనాడు మహిళలు చైతన్యమయి పురుషులకు దీటుగా అనేక రంగాలలో అభివృద్ధి పథంలో ఉన్నారని మల్లిబాబు యాదవ్ ప్రశంసించారు..ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు నాయక్, మత్స్య శాఖ సంఘం అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, వార్డ్ మెంబర్ బానోతు లక్ష్మానాయక్, వడ్డెర సంఘం మండల నాయకులు బండి ఉపేందర్, బీసీ నాయకులు చింతల పెద్ద వెంకయ్య, చింతల వెంకటేశ్వర్లు, అరి పిన్ని అశోక్, మేకల మహేష్ బాబు, గుగులోత్, కిషన్,పాల్గొన్నారు

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**ఏన్కూర్, జనవరి 3 (విజయం న్యూస్)**



ఏన్కూర్‌లోని కస్తూరి గాంధీ బాలికల విద్యాలయంలో మంగళ వారం సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళా చైతన్యానికి అదుర్యాలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయురాలు, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఉషారాణి ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా సావిత్రి బాయి పూలే "జయంతి" వేడుకలు



**తిరుమలాయపాలెం, జనవరి 3 (విజయం న్యూస్)**

తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి గ్రామంలో మంగళవారం అంగన్వాడి సెంటర్ లో భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 192.జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ మలుసూరమ్మ మాట్లాడుతూ పూర్వం భారత దేశంలో చదువుకునే హక్కు లేని రోజుల్లో జ్యోతిరావు సావిత్రిబాయి పూలేలు ప్రజలందరినీ ఏకం చేసి స్త్రీలు చదువుకోవాలని కృషిచేసిన మొట్టమొదటి భారతీయ మహిళ జ్యోతిరావు సావిత్రి పూలే మొదటి మహిళ ఉపాధ్యాయురాలుగా భారతదేశానికి చేసిన సేవలు అమోఘమని అదరికి చదువుకునే అవకాశం కల్పించిన మహానీయుడు మహాత్మ జ్యోతి రావుపూలే అయితే వారి సతీమణి సావిత్రిబాయి పూలే వారు స్త్రీ సమాజానికి అందరికీ చదువు చెప్పాలనే సంకల్పంతో మహిళలందరికీ చదువు చెబుతూ మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా సేవలు అందించారని ఆమె సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఇర్రి పద్మ , అంగన్వాడి ఆయా కొండ్రు యల్లమ్మ , పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# టిఎల్ఎం మేళా కార్యక్రమంలో పాల్గొన్న మెచ్చ

## మహిళ టీచర్లను ఘనంగా ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే.



**అశ్వారావుపేట** (ప్రతినిధి-విజయంన్యూస్)

అశ్వారావుపేట నియోజకవర్గం, దమ్మపేట లో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలలో ఏర్పాటు చేసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్( టి ఎల్ ఎం) కార్యక్రమంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నాడూ. భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు ప్రముఖ సంఘంస్కర్త, శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి (మహిళ ఉపాధ్యాయ దినోత్సవం) సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉపాధ్యాయులు చేసిన టిఎల్ఎం పరికరాలను ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు కి వివరించి, అనంతరం హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు మరియు బ్యాగ్ లు పంపిణీ చేశారు. నేడు మహిళ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల స్థాయిలో ఉన్న ప్రతి ఒక మహిళ టీచర్ ను ప్రత్యేకంగా ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే విద్యావ్యవస్థను బలోపేతం చేసి గురుకుల పాఠశాలలతో పాటు ప్రాథమిక స్థాయి నుంచే ఇంగ్లీష్ మీడియం నీ మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందనీ, మండల స్థాయి టి ఎల్ ఎం మేళా కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు చేసిన పరికరాలు వెనకబడిన విద్యార్థులకు సులభంగా అర్థం అయ్యే విధంగా ఉన్నాయని, అలాగే నేడు మహిళ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలంలోని మహిళ టీచర్లను సన్మానించడం చాలా సంతోషంగా ఉందన్నారు ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, ఎంపీపీ సోయం ప్రసాద్, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున్ రావు, సర్పంచ్ లు చిన్న వెంకటేశ్వర్లు, దుర్గ, యార్లగడ్డ బాబు, చామర్తి గోపి శాస్త్రి, అబ్దుల్ జిన్నా, పండూరి వీరబాబు, ఈశ్వర ప్రగడ నాగభూషణ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెడు మొక్కలను తొలగించారు.. మంచి మొక్కలను నాటారు

- సోషల్ మీడియాలో కథనాలకు స్పందించిన కూసుమంచి సర్పంచ్

-వందలాధి మొక్కలను నరికేసి..కొత్త మొక్కలను నాటిన చెన్నా మోహన్



**(కూసుమంచి-విజయంన్యూస్)**

కూసుమంచి మండల కేంద్రంలోని ఇరువైపుల డివైడర్ ను నిర్మాణం చేయగా, ఆ డివైడర్ లో పెద్దమొత్తంలో చెడు మొక్కలను(కొనోకార్పస్) నాటారు. ఆ మొక్కలు చాలా పెద్దగా వేపుగా పెరిగాయి. ఆ మొక్కలతో కూసుమంచి మండల కేంద్రానికే అందం వచ్చింది. అయితే ఆ మొక్కల వల్ల ప్రాణహాని, మానవాళికి ఇబ్బందులున్నట్లు కొంత మంది సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో ఆ మొక్కలపై సమగ్రంగా తెలుసుకున్న కూసుమంచి సర్పంచ్ చెన్నా మోహన్, పంచాయతీ కార్యదర్శి శంకర్ డివైడర్లలో నాటిన మొక్కలన్నింటిని సుమారు 30 మంది కూలీలతో తొలగించారు. వాడి కాడలను కూడా తొలగించి అద్భుతమైన, మానవాళికి సుగందాన్ని అందించే గన్నేరు, పూల మొక్కలను నాటారు. అయితే లక్షల రూపాయలు ఖర్చు వచ్చినప్పటికి ప్రజలకు హాని చేసే మొక్కలను తొలగించాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకున్నట్లు సర్పంచ్ తెలిపారు. ప్రజలకు హాణి చేసే మొక్కలను తొలగించిన కూసుమంచి సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి శంకర్ లపై సోషల్ మీడియాలో ప్రశంసల వర్షం కురుస్తోంది. సర్పంచ్, పంచాయతీ కార్యదర్శికి నెటిజన్లు అభినందనలు, ధన్యవాదాలు చెబుతున్నారు.

# ప్రజా రవాణా రంగం ఆర్టీసీ పరిరక్షణ ప్రజలందరి బాధ్యత

- ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి- ఆర్టీసీలో కార్మిక సంఘాల కార్యకలాపాలకు అనుమతించాలి

- "రవాణా రంగ కార్మికుల సంఘర్షణ యాత్ర" లో ఏ.ఐ.ఆర్.టి.డబ్ల్యూ.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. వీరయ్య పిలుపు.




(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

రవాణా రంగం లేకుండా ఈ సమాజాన్ని ఊహించడమే సాధ్యం కాదని,ప్రత్యేకించి ప్రజా జీవితంలో భాగమైన ప్రజా రవాణా రంగం ఆర్టీసీని రక్షించుకోవడం ప్రజలందరి బాధ్యత అని అఖిల భారత రోడ్డు రవాణా కార్మికుల సమాఖ్య (ఏ.ఐ.ఆర్.టి.డబ్ల్యూ.ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వీరయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మధ్యాహ్నం రవాణా రంగ కార్మికుల సంఘర్షణ యాత్ర (జీపుజాతా)తో ఖమ్మం డిపో వద్దకు వచ్చిన ప్రచార జాతా రథసారధులు ఏ.ఐ.ఆర్.టి.డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎస్.వీరయ్య,పి.శ్రీకాంత్ లకు ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్( సిఐటియు అనుబంధం) ఖమ్మం డిపో కమిటీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ప్రచార జాతా నాయకులపై పూలు చల్లుతూ,పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు.



ప్రజారవాణా రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న సంఘర్షణ యాత్ర జయప్రదం కావాలని ఆర్టీసీ కార్మికులు ఆకాంక్షించారు.ఖమ్మం డిపో వద్ద ఏ ఐ ఆర్ టి డబ్ల్యు ఎఫ్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా ఉపేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జాతా రథసారథి ఎస్.వీరయ్య మాట్లాడుతూ, ప్రజాజీవనంలో మమేకమై పనిచేస్తున్న రవాణా రంగ కార్మికుల పని పరిస్థితులు,వారి సమస్యలు దారుణంగా ఉన్నాయన్నారు.ప్రజా రవాణా సంస్థ ఆర్టీసీ ప్రభుత్వ రంగంలో ఉండటం మూలంగానే అనేకమంది పల్లెల నుంచి పట్టణాలకు వచ్చి చదువుకోవడానికి, ఉద్యోగాలు,వ్యాపారాలు చేసుకోవటానికి వృద్ధులు మహిళలు వికలాంగులు ప్రయాణించడానికి ఆర్టీసీ బస్సులు అనుకూలంగా ఉన్నాయన్నారు. ఆర్టీసీలో పని చేస్తున్న కార్మికులు కూడా రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల ద్వారానే ఉద్యోగాలు పొందారని ఇటువంటి సంస్థను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. ప్రజా రవాణా రంగాన్ని నిర్వీర్యం చేసే మోటార్ వాహనాల చట్టం 2019లో సమూలమైన మార్పులు చేయాలని,కార్పొరేట్ కంపెనీల ప్రాపకం కోసం చేసినటువంటి మోటారు వాహనాల చట్ట సవరణను విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమం అనంతరం ఎస్.వీరయ్య,పి.శ్రీకాంత్ లు డిపో గ్యారేజీ లోని కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పలువురు కార్మికులు అనేక సమస్యలను వారి దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల కేంద్రం(సిఐటియు) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్,రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్యాణ వెంకటేశ్వరరావు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి,రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు,రాష్ట్ర కార్యదర్శి జెల్లా పద్మావతి,ఖమ్మం రీజియన్ కోశాధికారి ఎస్.కె. పర్వీన్ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తుమ్మ విష్ణువర్ధన్,జిల్లా ఉపేందర్ కార్యనిర్వాహక అధ్యక్షులు వై.విక్రమ్,ఖమ్మం డిపో కార్యనిర్వాహక అధ్యక్షులు గుర్రం రామారావు,కార్యదర్శి గుండు మాధవరావు,డిపో కమిటీ నాయకులు పగిళ్లపల్లి నరసింహారావు, గడ్డం అయోధ్య,తోట కోటేశ్వరరావు,గణాచారి వేణు, బుగ్గవీటి లింగమూర్తి,ఆవుల వెంకటేశ్వర్లు, పొగాకు వెంకటకృష్ణ,కందికొండ నాగేశ్వరరావు, శాంత కుమారి,శోభారాణి,యనబోతుల శ్రీనివాస్(విక్కీవాసు) జంగం వెంకటేశ్వర్లు,మధిర డిపో నాయకులు జోగేశ్వరరావు,సత్తుపల్లి డిపో నాయకులు మిర్యాల వెంకటేశ్వర్లు,పలువురు సిఐటియు మరియు ఏ.ఐ.ఆర్.టి.డబ్ల్యూ.ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# టీజేఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

## సహాయ కార్యదర్శి అనంతారపు వెంకట చారి

**కారేపల్లి జనవరి3 (విజయం న్యూస్):**



జనవరి 8న టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జర్నలిస్టుల రాష్ట్ర మహాసభలు హైదరాబాద్‌లో భారీగా జరగనున్నాయని ఈ మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా సహాయ కార్యదర్శి అనంతారపు వెంకట చారి పిలుపునిచ్చారు. కారేపల్లి మండల కేంద్రంలో జరిగిన సంఘం మండల కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర మహాసభల వాల్పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఈ మహాసభలకు తరలివస్తున్నారని, ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర మంత్రి కేటీఆర్, రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణతో పాటు జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకత్వం పాల్గొనబోతున్నారని, ఉమ్మడి ఖమ్మంజిల్లా నుండి జర్నలిస్టులు డివిజన్ల వారీగా ప్రత్యేక బస్సుల సహకారంతో తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల జర్నలిస్టులు జిల్లా సహాయ కార్యదర్శి అనంతారపు వెంకటచారి, వైరా డివిజన్ నాయకులు భీమవరపు శ్రీనివాసరావులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విలేకరులు పాల్గొన్నారు.

టిఎల్ఎం మేళా కార్యక్రమంలో పాల్గొన్న మెచ్చ.

# మహిళ టీచర్లను ఘనంగా ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే

**అశ్వారావుపేట జనవరి3 (విజయం న్యూస్):**



అశ్వారావుపేట నియోజకవర్గం, దమ్మపేట లో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలలో ఏర్పాటు చేసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్( టి ఎల్ ఎం) కార్యక్రమంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నాడు. భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు ప్రముఖ సంఘసంస్కర్త, శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి (మహిళ ఉపాధ్యాయ దినోత్సవం) సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉపాధ్యాయులు చేసిన టిఎల్ఎం పరికరాలను ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు కి వివరించి, అనంతరం హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు మరియు బ్యాగ్ లు పంపిణీ చేశారు. నేడు మహిళ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల స్థాయిలో ఉన్న ప్రతి ఒక మహిళ టీచర్ ను ప్రత్యేకంగా ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే విద్యావ్యవస్థను బలోపేతం చేసి గురుకుల పాఠశాలలతో పాటు ప్రాథమిక స్థాయి నుంచే ఇంగ్లీష్ మీడియం నీ మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందనీ, మండల స్థాయి టి ఎల్ ఎం మేళా కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు చేసిన పరికరాలు వెనకబడిన విద్యార్థులకు సులభంగా అర్థం అయ్యే విధంగా ఉన్నాయని, అలాగే నేడు మహిళ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలంలోని మహిళ టీచర్లను సన్మానించడం చాలా సంతోషంగా ఉందన్నారు ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, ఎంపీపీ సోయం ప్రసాద్, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున్ రావు, సర్పంచ్ లు చిన్న వెంకటేశ్వర్లు, దుర్గ, %వీజూ,వీణా%, యార్లగడ్డ బాబు, చామర్తి గోపి శాస్త్రి, అబ్దుల్ జిన్నా,

# నిధులు లేక మధ్యలో ఆగిపోయిన గుడి

## దాతల కోసం ఎదురుచూస్తున్న గ్రామ ప్రజలు.

**దమ్మపేట విజయం న్యూస్ :-ం**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట నియోజకవర్గం, దమ్మపెట మండలం, అర్లపెంట గ్రామ పంచాతీల్లోనీ శ్రీ సీతా రాములు ఆలయం గత 22 సంత్సరాల కాలంగా నిధులు లేక మధ్యలోనే ఆగిపోయి వుంది. 22 సంత్సరకాలంగా ఆ గుడి గురించి పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. గుడి అసంపూర్ణంగా ఉన్న ప్రతి యేడాది గ్రామ ప్రజలు రాములు వారి కళ్యాణం ఆ గుడిలోనే నిర్వహిస్తున్నారు. గుడి సంపూర్ణంగా తయారు చేయడానికి గ్రామ ప్రజలు పలు విధాలుగా ప్రయత్నించిన ముందుకు వెళ్లలేని పరిస్థితి అని వాపోతున్నారు గ్రామ ప్రజలు, పెద్దలు. గుడికి అయ్యే ఖర్చు పెద్ద మొత్తం కావడం వల్ల ఏదైనా దాతల సహాయ సహకరాల కోసం ఎదురు చూస్తున్నారు అర్లపెంట గ్రామ ప్రజలు.

# ప్రభుత్వంపై పోరు తప్పదు.



**ములుగు ప్రతినిధి/జనవరి 3/విజయం న్యూస్:-**

ఆదివాసుల ఉద్యోగాలను గిరిజనేతరులకు కట్ట పెడుతున్న ప్రభుత్వ విధానాలపై పోరు తప్పదని ఆదివాసి మహిళా సంక్షేమ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేలె శమంతకమణి అన్నారు. 50 పడకల దవఖానాలో ఆదివాసేతరులను తొలగించాలని ఏటూర్ నాగారం ఐటిడిఏ ఎదుట చేస్తున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారంతో 69 రోజులకు చేరుకున్నాయి. రెండు మాసాలు గడిచిన అధికారులు గాని, ప్రభుత్వం గానీ నిర్లక్ష్య ధోరణి కనపరచడం జాతికే అవమానం అన్నారు. ఆదివాసులను ప్రభుత్వం అడవులకు, ఉద్యోగాలకు దూరం చేయాలని కుట్ర చేస్తుందని ఆరోపించారు. మేధావులంతా మౌనం వహించడం జాతికే ప్రమాదం అన్నారు. ఆదివాసి ప్రజానీకమంతా జాతి మేలు కోసం పోరాటాలు చేయక తప్పదని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆదివాసి మహిళా సంక్షేమ పరిషత్ ఏటూరు నాగారం మండల అధ్యక్షురాలు పాయం భారతి ,ఉపాధ్యక్షురాలు సోలం అరుణకుమారి, ప్రధాన కార్యదర్శి యాలం రామలక్ష్మి, బంద రమ్య, మడి స్వప్న, గొంది గౌరమ్మ పూనెం నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ నేతల భరోసా



**కారేపల్లి జనవరి3 (విజయం న్యూస్):**

కారేపల్లి మండలం వెంకటియా తండా గ్రామానికి చెందిన గుగులోత్ పుల్సింగ్ (పులా) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో, వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ తనయుడు తెలంగాణ రాష్ట్ర ఇన్కమ్ టాక్స్ కమిషనర్ లావుడియా జీవన్ లాల్ సూచన మేరకు సోమవారం వారి కుటుంబానికి వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాస రావు(25)కేజీలు, బిఆర్ఎస్ మండల నాయకులు అజ్మీర వీరన్న( 25)కేజీలు, వెంకటియా తండా యువకులు, బాణోత్ బాలు(50)కేజీల బియ్యంను కుటుంబ సభ్యులను అందచేసి పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటియ్య తండా బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బానోత్ భాస్కర్ నాయక్, ప్రధాన కార్యదర్శి జర్పుల జగన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు వాంకుడోత్ గోపాల్ నాయక్, గ్రామ నాయకులు జర్పుల లాలు నాయక్, డాక్టర్ గుగులోత్ బాబులాల్, భుక్య రాంసింగ్, భుక్య బిచ్చు నాయక్, యువ నాయకులు బాదావత్ సురేష్, ఆంగోత్ కుమార్ నాయక్, బానోత్ ప్రేమ్ కుమార్, వాంకుడోత్ అఖిల్, ఇస్లావత్ మోహన్, వాంకుడోత్ రాజేష్, గుగులోత్ సిద్ధార్థ, బాధిత కుటుంబ సభ్యులు గుగులోత్ నాగేశ్వరరావు, మంగ్తు (సోనియ), బాను, రవి (రెడ్డు), శ్రీను, బాబురావు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**కామేపల్లి జనవరి 03(విజయం న్యూస్)**

కామేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ బి.జె విద్యాసాగర్అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్త్రీ జనోద్ధరణ, మహిళా విద్యా సాధికారతకు సావిత్రిబాయి చేసిన కృషిని కొనియాడారు. కళాశాల విద్యార్థులు ఆమె జీవిత ఆశయాలను అందిపుచ్చుకొని చదువులో రాణించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఇంటర్ విద్య నారీశక్తి నాయకులు శ్రీమతి విజయలక్ష్మి , ఖమ్మం ఏఎస్ ఆర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి విజయ కుమారి, సంఘ బాధ్యులు ప్రమీల మేడం, లలితా మేడం , కళాశాల అధ్యాపక బృందం శ్రీమతి రాణి శ్రీమతి అనిత, వినోద్ బాబు, రేవతి లక్ష్మీ, శ్రీనివాస్, అక్బర్ బాషా, రషీద్ , లాలయ్య , కౌసర్ , కవిత , రాజేశ్వరి , , బోధనేతర సిబ్బంది లైబ్రేరియన్ గోపాలకృష్ణ , యూడిసి రాందాస్ , జూనియర్ అసిస్టెంట్ వెంకటరత్నం , శివ , ఆఫీస్ సుబార్డినెట్ జ్యోతి పాల్గొన్నారు.

# వరంగల్, హన్మకొండ జిల్లాల బార్ అసోసియేషన్ లో కోర్ట్ క్యాలెండరు అవిష్కరణ




(కూసుమంచి-విజయంన్యూస్)

ప్రముఖ న్యాయవాది డాక్టర్ మద్ది శ్రీనివాసరెడ్డి అచ్చు వేయించిన కోర్ట్ క్యాలెండరు2023 ను వరంగల్, హన్మకొండ జిల్లాల బార్ అసోసియేషన్ లో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా బార్ అసోసియేషన్ ట్రెజరర్ సుభాష్, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీధర్ రెడ్డి, యూనివర్సిటీ లా కాలేజీ ప్రొఫెసర్ సుధాకర్, పీసీసీ సభ్యులు, న్యాయవాది సీహెచ్ మధు, యూత్ కాంగ్రేస్ నాయకులు న్యాయవాది పృధ్వి, సీనియర్ న్యాయవాదులు రావుల శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, నరసింహ రావు, పోరిక సమ్మయ్య నాయక్, లావుడ్యా సిద్దు నాయక్, అజ్మీరా రవి నాయక్, తోగర శ్రీరామ్, ఏ రవి, మహిళా న్యాయవాదులు నవ్య శ్రీ,, శ్రీలత తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# సావిత్రి బాయ్ పూలే ఆశయాలను సాదిస్తాము




(ఖమ్మం-విజయంన్యూస్):

ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ప్రాంగణంలో సావిత్రి బాయ్ పూలే జయంతిని పురస్కరించుకొని యూనిటీ ఆఫ్ మాల జిల్లా కమిటీ , మహిళ సంఘం ఆధ్వర్యంలో సావిత్రి బాయ్ పూలే జయంతిని కందుల. ఉపేందర్, బీసీ. జేఏసీ చైర్మన్ పాల్వంచ రామారావు, బందెల. నాగలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో. యూనిటీ ఆఫ్ మాల జిల్లా స్టిరింగ్ కమిటీ సభ్యులు. రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్. గులగట్టు. యల్లయ్య పాల్గొని మాట్లాడుతూ తొలి మహిళ, విద్యావేత సావిత్రి బాయ్ పూలే సతారా జిల్లా నాయగావ్ వాసులైన లక్ష్మి బాయ్, ఖండోజి నెవసే పాటిల్ దంపతులకు 3 జనవరి 1831లో జన్మించారు అని అన్నారు. అక్షరం జ్ఞానం తెలియని సావిత్రి బాయ్ పూలే, తన భర్త సహాయంతొ విద్యావంతురాలు అయి ఉపాధ్యాయరాలుగా భారతదేశంలో ప్రప్రథమంగా, అడపిల్లలకు విద్యా నేర్పిన మహా యోధురాలు అని కొనియాడారు. చిలకభత్తిని.కనకయ్య మాట్లాడుతూ సావిత్రి బాయ్ పూలే ఈ దేశంలో ఉన్న బడుగు, బలహీన వర్గాల వారికీ, వెలుగు నింపిన యోధురాలు అని, ముఖ్యంగా కట్టుబాట్లతో ఉన్న స్త్రీ లను విద్యా నేర్పి, అన్ని రంగాలలో ప్రావీణ్యం చెందాలని, రాత్రి బావలు కష్టపడి విద్యావంతులుగా తీర్చి దిద్దిన దేశ భక్తురాలు అని అన్నారు. యూనిటీ ఆఫ్ మాల స్టిరింగ్ కమిటీ సభ్యులు మేడికొండ. శౌరి, జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి, కందుల. ఉపేందర్, గుమ్మడి. కనకరాజు, యూనిటీ ఆఫ్ మాల మహిళ సంఘం అధ్యక్షురాలు, గౌరవ అధ్యక్షురాలు ఇరువురు మాట్లాడుతూ అనాడు సావిత్రి బాయ్ పూలే వెనుక బడిన జాతుల గురించి అలోచించి , విద్యా బుద్దులు నేర్పాకపోతె. ఈ సమాజంలో స్త్రీ లకు , గౌరవం ఉండేది కాదని అన్నారు . అన్ని రంగాలలో హక్కు ఉన్నది అంటే వారిఅడుగు జాడల్లో సమాజాన్ని అధ్యయనం చేసిన డా, బాబా సాహెబ్ అంబేద్కర్ తీసుకొని వచ్చిన రాజ్యాంగం హక్కులు ప్రధానంగా స్త్రీ లకు స్వేచ్ఛ, సమానత్వం, ఉన్నది అంటే ఆ మహాన్ భావులు చేసిన పోరాటాలు, ఫలితమే అని అన్నారు. పాల్వంచ రామారావు మాట్లాడుతూ జ్యోతి రావు పూలే, సావిత్రి బాయ్ పూలే ఈ దేశానికి మహాత్ములు అంటరానితనం, బానిసత్వం, శ్రేమదోపిడీ లకు వీటికి వ్యతిరేకంగా పోరాడిన యోధులు, వీరు, రాజకీయంగ చట్టసభలలో ప్రాముఖ్యత ఉన్నది అంటే వీరు చేసిన పోరాటం, యొక్క ఫలితమే అని అన్నారు. ఇప్పటికైన ఐక్యత లేక విభజన చేయబడుతున్నాం. అందుకే కల్సి కట్టుగా ఉండాలని ఎచ్చరించిన్నారు. ఈ కార్యక్రమంలో యూనిటీ ఆఫ్ మాల జిల్లా నాయకులు, జమ్మి. వీరబాబు, కమటం. వెంకన్న, చింతల. రవి , జగటి. మధు, శ్రీనివాస్ రావు, ఆదినారాయణ, సీహెచ్. వెంకన్న, యస్సీ, బీసీ, బహుజన వాదులు, అభ్యుదయ, ఉద్యమకారులు పాల్గొన్నారు.

# గోర్మాటి సమ్మేళనం జయప్రదం చేయండి



(జులురుపాడు-విజయంన్యూస్)

బంజరజాతి ఐక్యత కోసం జనవరి 8న జూలూరుపాడు మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన గోర్ మాటి సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని జూలూరుపాడు ఎంఈవో వెంకట్ నాయక్ మండల టీచర్లకు పిలుపు నిచ్చారు.మంగళవారం జులురుపాడు మండల కేంద్రం లో జరిగిన కార్యక్రమంలో వెంకట్ నాయక్ మాట్లాడుతూ బంజారా జాతి ఐక్యత కోసం గోర్ మాటీ సభ ను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. కావున జనవరి8 జూలూరుపాడు మండల కేంద్రం లో జరిగే గోర్ మాట్టి సభ ను అందరూ తప్పక పాల్గొని విజయవంతం చేయాలని పిలుపనిచ్చారు. సభ నిర్వహకులు భూక్యా దేవీలాల్ నాయక్ మాట్లాడుతూ బంజారా జాతి సంస్కృతి,సంప్రదాయాలకు, గోర్ బంజారా ధర్మ రక్షణ కోసం సభ ను జరుపుతున్నట్లు వెల్లడించారు. గోర్ బంజారా విద్యావంతులు,ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్న జాతి బిడ్డలని ఏకతాటిపై తీసుకువచ్చి బంజారా ఐక్యతకు కృషి చేయనున్నట్లు తెలిపారు. జూలూరుపాడు మండల కేంద్రం లో భారీ ర్యాలీ,సభ, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హలావత్ నర్సింహ , మలోత్ లాలూ, లక్ష్మణ్, విద్యార్థి సంగం బాలు నాయక్, హాలవత్ రమణ,దరావత్ శ్రీను,బానోత్ శ్రీను , ఎల్.మురళీకృష్ణ, శంకర్, భాస్కర్, అశోక్, నర్సింహ, హనుమ తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ నేతలపై కేసును కొట్టేసిన కోర్టు



(ఖమ్మం-విజయంన్యూస్)

యువజన కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ పై 2018 సం!! లో ఖమ్మం 1 టౌన్ పోలీస్ స్టేషన్ లో నమోదు చేసిన కేసు కొట్టివేస్తూ మీపై మోపిన కేసు అభియోగాలు నిరాపరాధం అంటూ ఖమ్మం మొదటి సెషన్స్ కోర్టు తీర్పు వెల్లడించింది. 2018 సంవత్సరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎన్ఎస్ యుఐ అధ్యక్షులుగా ఉన్న యడ్లపల్లి సంతోష్ పై నాటి ఏసీపీ, టౌన్ సిఐ, యస్.ఐ ఉద్దేశ పూర్వకంగా అధికార పార్టీ నేతల వత్తిడి మేరకు (1073/2018) నమోదైన కేసులో మంగళవారం ఖమ్మం జిల్లా మొదటి సెషన్స్ కోర్టు తీర్పు వెలవడించడం జరిగింది. ఈ కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న యడ్లపల్లి సంతోష్ తో పాటు బురద రాఘవాపురం సర్పంచ్ బానోత్ శ్రీకాంత్, మద్దెల ఉపేందర్, రాందాస్ లను నిర్దోషులుగా వెలువరిస్తూ కేసు కొట్టివేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ మాట్లాడుతూ ఎటువంటి తప్పు చేయకపోయినా అధికార పార్టీ నేతల ఒత్తిడి వల్ల ఆనాటి పోలీసు వారు నమోదు చేసిన అక్రమ కేసులో ముద్దాయిలుగా నాలుగు సంవత్సరాలు కోర్టు చుట్టూ తిరిగాము అని తెలిపారు. కోర్టు తీర్పుతో మా ఆత్మ విశ్వాసం రెట్టింపు అయింది అని అన్నారు. ఇటువంటి అక్రమ కేసులకు భయపడి కాంగ్రెస్ పార్టీ మారేది లేదు అని తెలియజేశారు, ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఐడియాలజీ తో శాంతియుతంగా ప్రాణం పోయేవరకు కొట్లడుతాం అని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ అన్నారు.